క్లుప్తంగా

వడ్డీ లేని రుణాలివ్వడం శుభపరిణామం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ప్రజలకు వడ్డీ రహిత రుణాలు ఇవ్వడానికి ఖిద్మత్ సొసైటీ ముందుకు రావడం శుభ పరిణామమని ఎమ్మెల్యే ఆళ్ల నాని అన్నారు. స్థానిక తంగెళ్లమూడి ఎస్ఎ సీవీఎల్ ప్లాజాలో ఖిద్మత్ మ్యూచువల్లి ఎయిడెడ్ కోఆపరేటివ్ థ్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ నూతన శాఖను శుక్రవారం నాని ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. తంగెళ్లమూడి నేహర్ మసీదులో ఏర్పాటుచేసిన సభలో నాని మాట్లాడారు. ప్రజలను ఆర్థిక ఇబ్బందుల నుంచి విముక్తి కలిగించే ఇటువంటి సొసైటీలకు తమ ప్రభుత్వ సహకారాలు ఉంటాయని తెలిపారు. జమాఅతె ఇస్లామి హింద్ రాష్ట్ర అధ్యక్షుడు ముహమ్మద్ రఫీఖ్ మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ సొసైటీలో ఖాతా తెరిచి మూడు నెలలు అనంతరం రుణాలు పొందవచ్చన్నారు. సొసైటీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు ఎండీ నయీముల్లా, మేనేజింగ్ కమిటీ ప్రెసిడెంట్ సయ్యద్ బాజీద్, డైరెక్టర్స్ ఎండీ మునవర్, ఎండీ రిజ్వాన్, ఎండీ సాదతుల్లా, ఎండీ చాంద్, సొసైటీ మేనేజర్ షేక్ రబ్బాని, ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవులు, కార్పొరేటర్ ఎండీ ఇలియాస్ పాషా, సొసైటీ సిబ్బంది ఏ రెహమాన్ అక్బర్, ఎండీ రఫీ తదితరులు పాల్గొన్నారు.

వీరయ్య మృతికి సంతాపం

ఏలూరు (టూటౌన్): ఆంధ్రప్రదేశ్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, సకల కళాకారుల సంఘం జిల్లా నాయకులు శలా నాగకోటి వీరయ్య మరణానికి ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడుపు కన్నయ్య ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. వీరయ్య మరణం చేనేత కార్మిక వర్గానికి, కళాకారులకు తీరని లోటని పేర్కొన్నారు. వీరయ్య కుటుంబ సభ్యులకు చేనేత కార్మిక సంఘం తరుపున సానుభూతి తెలిపారు.

ఏఎస్ఆర్ వాకర్స్ పాలకవర్గం ఎన్నిక

ఏలూరు రూరల్: అల్లూరి సీతారామరాజు స్టేడియం వాకర్స్ అసోసియేషన్ నూతన పాలకవర్గ ఎన్నిక శుక్రవారం నిర్వహించారు. వాకర్స్ ఇన్‌స్టాలేషన్ ఆఫీసర్ వై.సత్యనారాయణ, రీజనల్ కౌన్సిలర్ కె.నరసింహమూర్తి ఎన్నికైన అధ్యక్షుడు ఎంఎస్ అక్బర్, కార్యదర్శి ప్రత్తిపాటి నాగవిఘ్నేశ్వరరావు, కోశాధికారి విశ్వనాథ మాధవరావు, మహిళల అసోసియేషన్ అధ్యక్షురాలు కర్రి అరుణ, కార్యదర్శి మేరీ మాణిక్యం, కోశాధికారి రామ్ సత్యవతి, ఇతర సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. తొలుత వాకర్స్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ నెల 28న వాకర్స్ కోసం స్టేడియంలో ఉచిత దంత వైద్య శిబిరం ఏర్పాటుచేశామని అధ్యక్షుడు వెల్లడించారు. కార్యక్రమంలో ఎస్ జగదీశన్, ఎస్కే సత్తార్, కె.సాంబశివరావు, కొమ్మ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

చేబ్రోలు - దూబచర్ల రహదారి పనుల ప్రారంభం

ఉంగుటూరు: చేబ్రోలు నుంచి దూబచర్ల వరకు ఆర్అండ్‌బీ రహదారిని రూ.3.50 కోట్ల నిధులతో అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రైతు సలహా మండలి జిల్లా చైర్మన్ వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు మరడ మంగరావు, జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, ఏఎంసీ మాజీ చైర్మన్ మరడ రమావతి, పంచాయతీ రాజ్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల గోపి, సర్పంచులు చాంబర్ మండల అధ్యక్షుడు పుత్సకాయల విష్ణుమూర్తి, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

పార్టీ విజయంలో యువజన విభాగం కీలకం కావాలి

దెందులూరు: వైఎస్సార్ సీపీ అభ్యర్థుల విజయంలో యువజన విభాగం నాయకులు అన్ని స్థాయిల్లో సేవలందించాలని ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ అన్నారు. గురువారం ఎంపీ కార్యాలయంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు కట్టా ఏసుబాబు, చల్లా మేరి రాజు, శివ కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ఏలూరు ఎంపీ అభ్యర్థితో పాటు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే అభ్యర్థుల విజయానికి పార్టీలోని అన్ని విభాగాలతో పాటు యువజన విభాగ నాయకులు విశిష్టమైన సేవలందించి వారి విజయానికి సహకారాలు అందించాలన్నారు.

కార్మికులకు సత్కారం

దెందులూరు: గ్రామాల పరిశుభ్రత లక్ష్యంగా విశేష సేవలందిస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని గోపన్నపాలెం సర్పంచ్ కోటే నాగమల్లేశ్వరి కుమార్, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఏనుగు రామాంజనేయులు, ఎంపీటీసీలు సువ్వా ప్రభుదాసు, ఏనుగు అంజలి ప్రసాద్ అన్నారు. శుక్రవారం గోపన్నపాలెం సచివాలయంలో గ్రామ పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న ఏడుగురు పారిశుధ్య కార్మికులను పంచాయతీ తరపున ఘనంగా సన్మానించారు. వైఎస్సార్ సీపీ నాయకులు పసుమర్తి శ్రీనివాస్, మోర్ల సుబ్బారావు, వీరంకి సత్యనారాయణ ఉన్నారు.

పరిశుద్ధ నిత్యసహాయమాత మహోత్సవాల్లో ప్రార్థనలు

దెందులూరు: పోతునూరు ఆర్‌సీఎం చర్చిలో పరిశుద్ధ నిత్య సహాయమాత మహోత్సవాలు శుక్రవారం ఫాదర్ పరిసే డేవిడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. దెందులూరు, భీమడోలు, ఏలూరు మండలాల నుంచి భక్తులు పాల్గొని ప్రార్థనలు చేశారు. వేగవరం ఫాదర్ మోజెస్, ఫాదర్ డేవిడ్ దివ్యపూజాబలి అర్పించారు.



స్వయం సహాయక మహిళలకు చెక్కు అందించిన కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, జిల్లా జడ్జి సీహెచ్ పురుషోత్తమకుమార్, ఎస్పీ మేరీప్రశాంతి, ఇడా చైర్మన్ శ్రీనివాస్



పరేడ్‌లో దిశ వాహనాల ప్రదర్శన



విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

ఘనంగా గణతంత్ర దినోత్సవం

జిల్లా కేంద్రంలోని ఏలూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ పాల్గొన్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వివిధ ప్రభుత్వ శాఖలు ప్రదర్శించిన శకటాలు ప్రజలను ఆకట్టుకున్నాయి.

– సాక్షి ఫొటో గ్రాఫర్ / ఏలూరు

మహనీయుల ఆశయాలే స్ఫూర్తి

- ఏలూరులో రూ.వెయ్యి కోట్ల అభివృద్ధి
- గణతంత్ర వేడుకలో జెండా ఆవిష్కరించిన మేయర్ నూర్జహాన్

ఏలూరు టౌన్: స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను సాధించిన మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశాభివృద్ధికి, జాతీయ సమగ్రతకు పాటుపడాలని ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ అన్నారు. ఏలూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఆలపించిన వందే మాతర గీతంతో వేడుక ప్రారంభమైంది. మహాత్మా గాంధీ విగ్రహానికి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి మేయర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నూర్జహాన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని అమల్లోకి తెచ్చుకున్న ఈ రోజు భారతీయులందరికీ పండుగ రోజన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామస్వరాజ్యాన్ని సాకారం చేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకే పాలన చేరువ చేశారని వివరించారు. ఏలూరు నగరపాలక సంస్థ పరిధిలో ఎమ్మెల్యే ఆళ్ల నాని కృషి, సహకారంతో నాలుగేళ్ల 8 నెలల కాలంలో నగరపాలక సంస్థ పరిధిలో రూ.1000 కోట్ల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. ఏలూరులో 31 వేల మందికి ఇళ్ల పట్టాలు అందించామని, త్వరలోనే అందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తామని తెలిపారు. ఏలూరు నగరంలో రూ.562 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేయగా, 80 వేల కుటుంబాలకు రూ.508 కోట్లు సంక్షేమ పథకాల రూపంలో అందజేశామని, ఇవన్నీ సీఎం జగన్ ప్రభుత్వానికే సాధ్యమని చెప్పారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థలో విశిష్ట సేవలు అందించిన 30 మంది అధికారులు, సిబ్బంది, కార్మికులకు ప్రశంసా ప్రతాలను అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాసరావు, నూకపెయ్యి సుధీర్‌బాబు, కోఆప్షన్ సభ్యుడు ఎస్ఎంఆర్ పెదబాబు, కార్పొరేటర్లు జిజ్జువరపు విజయనిర్మల, తంగెళ్ల రాము, మునగాల కేదారేశ్వరి, అద్దంకి హరిబాబు, గునుపూడి శ్రీనివాసరావు, నగర కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ, అదనపు కమిషనర్ సీహెచ్ బాపిరాజు, డిప్యూటీ కమిషనర్ రాధా, పీఓ కృష్ణమూర్తి, ఎంహెచ్ఓ డాక్టర్ మాలతి, ఎస్ఈ వెంకటేశ్వరరావు, ఎంఈ భాస్కరరావు, ఏసీపీ చలపతి రావు, అధికారులు, సిబ్బంది ఉన్నారు.

గ్రామస్వరాజ్యానికి బాటలు

జాతిపిత మహాత్మాగాంధీ కలలు కన్న గ్రామస్వరాజ్య స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్‌పర్సన్ పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి అన్నారు. ఏలూరు 7వ డివిజన్‌లోని బాలగంగాధర్ తిలక్ నగరపాలక పాఠశాలలో ఆమె ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో గ్రామస్వరాజ్యాన్ని తీసుకుచ్చేందుకు చేస్తోన్న కృషిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు షద్రక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

దేశసమగ్రత, సమైఖ్యతలకు కృషి చేయాలి

ఏలూరు(మెట్రో): దేశసమగ్రత, సమైఖ్యతలకు కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి అన్నారు. ఏలూరు జిల్లా కలెక్టరేట్‌లో ఆమెను త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాల వద్ద నివాళులర్పించారు. పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. నేడు స్వాతంత్ర్య సమరయోధుల పోరాటాన్ని, కృషిని గుర్తుచేసుకున్నట్లే మన దేశ కీర్తిని గుర్తు చేసుకునే రోజని ఆమె పేర్కొన్నారు. భారత రాజ్యాంగం ప్రపంచంలో ఎంతో విశిష్టత కలిగి ఉందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, ట్రైనీ ఉప కలెక్టర్ టి.శ్రీపూజ, డీఎస్ఓ ఆర్ఎస్ఎస్ రాజు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సత్యనారాయణ, బాబ్జీ, భాను శ్రీ, సెట్ వెల్ సీఈఓ మెహ్రాజ్, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడీ ఆర్ మణి, కలెక్టరేట్ ఏఓ రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

- ఏలూరు జిల్లా సమాచార పౌర సంబంధాధికారి కార్యాలయంలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా పౌర సంబంధాధికారి ఆర్‌వీఎస్ రామచంద్రరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో డివిజనల్ పీఆర్ఓ సీహెచ్ దుర్గాప్రసాద్, సీహెచ్ రాంబాబు, కె.ధనుంజయరాజు, కె.సూర్యనారాయణ, డి.శౌరీప్రసాద్, టి.బాబురావు, పి.సాగర్, ఎస్.గంగాధరరావు, శారద, మల్లీశ్వరి, రత్నం, రేష్మ, రామారావు, సంధ్యాకమల, పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర వేడుకలు

ఏలూరు (టూటౌన్): 3వ డివిజన్ నవాబ్‌పేట కాలనీలో బహుజన సేన వ్యవస్థాపక అధ్యక్షుడు మత్తే బాబీ ఆధ్వర్యంలో ఏలూరు కథోలిక పీఠాధిపతి బిషప్ పొలిమేర జయరావు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రజలు శాంతి, సమాధానాలతో జీవించాలని పిలుపునిచ్చారు. ఫాదర్ ఇంజమాల మైఖేల్, జక్కుల బెనర్జీ, బహుజన సేన రాష్ట్ర కోశాధికారి మత్తే కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డోలా శాంతి, నాయకులు ముప్పన రాజు, ఏలేటి మనోజ్, కోలా మణి, కొత్తలంక నవీన్ కుమార్, గోక పోలినాయుడు తదితరులు పాల్గొన్నారు.

మహానుభావుల త్యాగఫలం

ఎందరో మహానుభవులు కష్టపడి దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చారని నవసమాజ్ సొసైటీ చైర్మన్ నేతల రమేష్ బాబు అన్నారు. కొత్తరోడ్డులోని సొసైటీ కార్యాలయంలో బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కర్రి వేణు గోపాలరావు, కొత్తల పూర్ణ మల్లికార్జున్, కర్రి అంబేడ్కర్, భూపతి అప్పారావు, ఎల్ఐసీ రాజు, బూరుగు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి

రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి అందరూ కృషి చేయాలని ఏవీఆర్ విజ్ఞాన కేంద్రం కమిటీ సభ్యులు పి.ఆదిశేషు కోరారు. అశోక్ నగర్‌లో నిర్వహించిన వేడుకలో రాజ్యాంగ మౌలిక అంశాలను ఆయన వివరించారు. రాజ్యాంగ పీఠికపై ప్రతిజ్ఞ చేయించారు. పలు దేశభక్తి గీతాలను ఆలపించి ఆకట్టుకున్నారు. పలువురు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లౌకిక వాదానికి తూట్లు

మత రాజకీయాలను ప్రోత్సహిస్తూ రాజ్య వ్యవస్థను ఆయుధంగా వాడుకుంటోన్న బీజేపీ లౌకిక వాదానికి తూట్లు పొడుస్తోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డేగా ప్రభాకర్ విమర్శించారు. స్థానిక సీపీఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవన్ వద్ద ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

వెల్లివిరిసిన గణతంత్ర దినోత్సవ స్ఫూర్తి

ఏలూరు (ఆర్ఆర్‌పేట): నగరంలో గణతంత్ర దినోత్సవ స్ఫూర్తి వెల్లివిరిసింది. ఏలూరు ప్రజా రవాణా శాఖ అధికారి కార్యాలయంలో దాదాపు 30 మంది ఉత్తమ కార్మికులకు అవార్డులు ప్రదానం చేశారు. జిల్లా ప్రజా రవాణా శాఖ అధికారి ఎన్‌వీఆర్ వరప్రసాద్ మాట్లాడుతూ సంస్థలోని అన్ని విభాగాల కార్మికులందరూ కష్టపడి సంక్రాంతి సందర్భంగా తిప్పిన బస్సుల ద్వారా రూ.కోటికి పైగా ఆదాయం పొందామని ఇదే స్ఫూర్తితో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. డీపీటీఓ ఆఫీస్ ఇన్‌చార్జి పీఓ పి.వేణుగోపాలరావు, ఏలూరు డిపో మేనేజర్ బి.వాణి, ఏలూరు, జంగారెడ్డిగూడెం, నూజివీడు డిపోల నుంచి కార్మికులు, కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు. విద్యుత్ భవన్‌లో ఈపీడీసీఎల్ ఏలూరు ఆపరేషన్ సర్కిల్ ఎస్ఈ పి.సాల్మన్‌రాజు జెండాను ఆవిష్కరించారు. సంస్థ ఓసీ ఉద్యోగుల సంఘం డిస్కం ప్రతినిధి తురగా రామకృష్ణతో పాటు పలువురు అధికారులు, సిబ్బందికి ఉత్తమ ప్రతిభ అవార్డులు ప్రదానం చేశారు. పలువురు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, విద్యుత్ రెవెన్యూ, విద్యుత్ విజిలెన్స్ అధికారులు పాల్గొన్నారు.

విద్యా సంస్థల్లో..

కోటదిబ్బ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ జి.గిరిబాబు జాతీయ పతాకావిష్కరణ చేశారు. సీఆర్ఆర్ కళాశాలలో ఎన్‌సీసీ విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ కేఏ రామరాజు జాతీయ జెండా ఆవిష్కరించారు. ఎన్‌సీసీ క్యాడెట్ల గౌరవ వందనం స్వీకరించారు. వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులుక బహుమతులు అందజేశారు. ఎన్‌సీసీ అధికారి లెఫ్టినెంట్ ఎం నవీన్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ వంగా వెంకటేశ్వరరావు జెండా ఆవిష్కరణ చేశారు. వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డీవీవీ ఫణికుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో..

వైఎంహెచ్ఏ హాల్లో హిందూ యువజన సంఘం మేనేజ్‌మెంట్ కమిటీ అధ్యక్షుడు యర్రా సోమలింగేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. హిందూ యుజవన సంఘం నాయకులు కేవీ సత్యనారాయణ, వేణుగోపాల్ లునాని, ఎంవీవీ నాగేశ్వరరావు, గుడిపాటి లలిత శర్మ, జవ్వాజి మోహన్ విఠల్ తదితరులు పాల్గొన్నారు. రామకృష్ణాపురంలోని సాహిత్య మండలి ప్రాంగణంలో సంస్థ ఉపాధ్యక్షుడు కేవీ సత్యనారాయణ జెండా ఆవిష్కరణ చేశారు. ప్రధాన కార్యదర్శి పుల్లాభొట్ల పురుషోత్తమరావు మానవత సంస్థ ప్రతినిధి ఆలపాటి నాగేశ్వర రావు తదితరులు గణతంత్ర దినోత్సవ విశిష్టతను వివరించారు.

మాజీ సైనిక సంక్షేమ సంఘానికి విరాళం

ఏలూరు (టూటౌన్)/ఏలూరు (ఆర్ఆర్‌పేట) : మాజీ సైనిక సంక్షేమ సంఘానికి తపన ఫౌండేషన్ ద్వారా రూ.5 లక్షల విరాళం అందిస్తానని ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు జీఎస్ఆర్ చౌదరి ప్రకటించారు. శుక్రవారం సంఘ ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో ఆయన ఈ ప్రకటన చేశారు.



ఏలూరు టౌన్ : గాంధీజీకి మేయర్ నూర్జహాన్ నివాళి



ఏలూరు(మెట్రో) : గాంధీజీకి జేసీ లావణ్యవేణి నివాళి



ఏలూరు(మెట్రో) : జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ కార్యాలయంలో



ఏలూరు (ఆర్ఆర్‌పేట) : ఆర్టీసీ సిబ్బందికి అవార్డుల ప్రదానం



ఏలూరు టౌన్ : జెండాను ఆవిష్కరిస్తున్న శ్రీలక్ష్మి



ఏలూరు (టూటౌన్) : అంబేడ్కర్‌కు నివాళి



ఏలూరు (ఆర్ఆర్‌పేట) : విద్యుత్ ఉద్యోగులకు పురస్కారాలు



ఏలూరు (ఆర్ఆర్‌పేట) : సీఆర్ఆర్ కళాశాలలో గౌరవ వందనం చేస్తున్న ఎన్‌సీసీ క్యాడెట్లు



ఏలూరు రూరల్ : ఏలూరు మార్కెట్‌యార్డ్‌లో జెండాను ఆవిష్కరించిన చైర్మన్ నెరుసు చిరంజీవులు



ఏలూరు (టూటౌన్) : నవసమాజ్ సొసైటీలో..



ఏలూరు రూరల్ : పూలమాల వేస్తున్న రాము



ఏలూరు టౌన్ : నగరపాలక సంస్థ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన మేయర్

మువ్వన్నెల జెండా రెపరెపలు

ఏలూరు రూరల్ : ఏలూరు మార్కెట్ యార్డ్‌లో నిర్వహించిన వేడుకలో చైర్మన్ నెరుసు చిరంజీవులు, వైస్ చైర్మన్ కంచెన రామకృష్ణ, కార్యదర్శి ఎ.శారదరాణి, పాలకవర్గ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు. జాతీయ జెండా ఎగరేసి, జాతీయ నాయకుల సేవల కొనియాడారు. శనివారపుపేట పరివర్తన బదిరుల పాఠశాలలో జిల్లా విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ సహాయ సంచాలకులు పి.రాకాడమణి జెండా ఆవిష్కరించారు. బదిరుల్లో దివ్యాంగులమనే భావన పోగొట్టేందుకు కృషి చేయాలని రాకాడమణి అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అముదాల అప్పలస్వామి కాలనీలో మండల పరిషత్ పాఠశాలలో కార్పొరేటర్ తంగెళ్ల రాము జెండాను ఆవిష్కరించారు. ఆటల పోటీల్లో విజయం సాధించిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు అప్పిరెడ్డి రంగముత్యాలు, ఎలగ అన్నవరం, జక్కన జయరాంరెడ్డి, సాయన రాంబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ బి.ప్రణవి జెండా ఎగరేసారు. ఎంపీపీ పెన్మెత్స శ్రీనివాసరాజు, ఏఓ వై.సుజాత, ఈఓపీఆర్డీ ఎం సరళకుమారి, ఎంఎస్ఆర్ఈజీఎస్ ఏపీఓ కిషోర్, జేఏ కడమ్మ తదితరులు పాల్గొన్నారు. వైఎస్సార్ కాలనీలోని మండల పరిషత్ పాఠశాలలో బాలబాలికలు భారత మాత, మహాత్మాగాంధీ, బీఆర్ అంబేడ్కర్, బాబూ రాజేంద్రప్రసాద్, జవహర్‌లాల్ నెహ్రూ వేషధారణతో అలరించారు. వైఎస్సార్ సీపీ నాయకులు నరేంద్ర పాల్గొన్నారు. ఉపాధ్యాయులు లక్ష్మి, జీజేఏ స్టీవెన్, కిరణ్‌కుమారి, జరీనా వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.

కేంద్రం విధానాలకు వ్యతిరేకంగా నిరసన

ఏలూరు (టూటౌన్): గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర కార్మిక సంఘాల ఐక్య వేదిక, ఎస్‌కేఎం ఇచ్చిన దేశవ్యాప్త పిలుపులో భాగంగా శుక్రవారం ఏలూరులో రైతులు, కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం రైతాంగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రాక్టర్లు, బైకులతో భారీ ర్యాలీ నిర్వహించారు. రైతాంగాన్ని రక్షించాలి, దేశాన్ని కాపాడాలంటూ నినదించారు. పాత బస్టాండ్ సెంటర్ నుంచి జిల్లా పరిషత్ సెంటర్ వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా వివిధ రైతు సంఘాల నాయకులు కె.శ్రీనివాస్, పి.సోమశేఖర్, ధర్ముల సురేష్, బండి వెంకటేశ్వరరావు, ఎ.రవి, డీఎన్‌వీడీ ప్రసాద్, బద్దా వెంకట్రావు, కె.కృష్ణమాచార్యులు, ఎస్కే బాషా తదితరులు మాట్లాడారు. ఢిల్లీ రైతాంగ ఉద్యమం సందర్భంగా మోదీ ప్రభుత్వం లిఖిత పూర్వకంగా రైతాంగానికి ఇచ్చిన ఏ ఒక్క హామీనీ అమలు చేయకుండా మోసగించిందని విమర్శించారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం మద్దతు ధరలు ప్రకటించి అమలు చేయాలని, మద్దతు ధరల గ్యారెంటీ చట్టం తేవాలని కోరారు. కేరళ తరహాలో రుణ విమోచన చట్టం తేవాలన్నారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, ఉపాధి హామీ పథకంలో ఏడాదికి 200 రోజులు పనులు కల్పించి రోజుకు కనీస వేతనం రూ.600 ఇవ్వాలని కోరారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలన్నారు. రానున్న ఎన్నికల్లో కార్మిక, కర్షక ఐక్యతతో బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపు నిచ్చారు. రైతు, కార్మిక సంఘాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.



ఏలూరులో ప్రదర్శన నిర్వహిస్తున్న కార్మిక సంఘాల ఐక్య వేదిక నాయకులు

నవరత్న పథకాలతో పేదలకు ఎంతో మేలు

పెదపాడు: 'నేను మీకు మేలు చేస్తేనే ఓటు వేయండని అడిగే దమ్మున్న నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి' అని ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్, ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. పెదపాడు మండలం నాయుడుగూడెం నుంచి ప్రజా ఆశీర్వాదయాత్రను జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. సత్యవోలులోని వైఎస్సార్ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఎంపీ కోటగిరి శ్రీధర్ మాట్లాడుతూ సీఎం జగన్ ప్రవేశపెట్టి అమలు చేసిన నవరత్న పథకాలతో పేదలకు ఎంతో మేలు చేకూరిందని అన్నారు. 175 శాసనసభ స్థానాల్లో వైఎస్సార్ సీపీ విజయం సాధించాలని సీఎం జగన్ లక్ష్యంగా నిర్దేశించారని ఆ దిశగా పార్టీ శ్రేణులు కృషి చేయాలని అన్నారు. మరలా మాయ మాటలు చెప్పేందుకు ప్రతిపక్ష నాయకులు ప్రజల ముందుకు వస్తారని అలాంటి వారిని నమ్మవద్దన్నారు. ఏలూరు పార్లమెంటు సమన్వయ కర్త కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు, మేయర్ నూర్జహాన్ పెదబాబు, చింతలపూడి నియోజకవర్గ సమన్వయ కర్త విజయరాజు, ఏలూరు జెడ్పీటీసీ మండల సరస్వతి కొండలరావు, జెడ్పీ వైస్ చైర్మన్ పెనుమాల విజయబాబు, వడ్డి కార్పొరేషన్ చైర్మన్ ముంగర సంజీవకుమార్, సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్, ఏఎంసీ అధ్యక్షుడు అప్పన ప్రసాద్, ఎంపీపీ బత్తుల రత్నకుమారి పాల్గొన్నారు.



సత్యవోలులో పాదయాత్ర చేస్తున్న ఎంపీ శ్రీధర్, ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, జెడ్పీ చైర్ పర్సన్ పద్మశ్రీ